ధికుఁడెవ్వఁడు । లోకమ్ములఁగలుగుసురలలోఁ గావుననీ । లోకుల నెల్లను
బ్రోచుచు । నీకోటరమునవసింపు మీశగిరీశా॥ (గీ) కాశియందువిశ్వే
శ్వరాఖ్యనువసించి । జనులకెల్లనుముక్తియొసంగినట్లు । కరుణనీవృక్ష
మూలకోటరములోన । నధివసింపుముమధుకేశ్వరాఖ్యనఘారి॥ (చ) అని
పలుమారునీరజభవాచ్యుతవజ్రిముఖామరాళిభ । క్తినివినుతింపఁగాన
నుమతించిహరుండు సమస్తమేదినీ । జనులనుబ్రోచుచిత్తమున నయ్యెన
తద్ద్రుమమూలకోటర । మ్మున వసియించె తాఁబ్రమథముఖ్యులతోడ న
దృశ్యమూర్తియై॥ (క) ఆపగిదిభువినిశుభములు । ప్రాపింపహరుండు
కోటరంబున తేజో । రూపముననుండఁగనుదివి । జాపగయునువచ్చివే
డ్కనందువసించెన్॥ (గీ) నలినసంభవుఁడపుడబ్జనాభుఁజూచి । భక్తవ
త్సలమును నాతపంబుమెచ్చి । హరుఁడు నీవునొసంగినవరముగాన నీవునిం
దువసింపుము నెమ్మితోడ॥ (వ) అనివేడిననవ్వనజనాభుండునుకరుణా
సముద్రుండగుట నవ్విధంబున తత్క్షేత్రపాలకుండై యధివసించె నయ్యా
వసరంబున॥ (సీ) హరిహరుల్ముందుసత్కరుణతోఁ దనకు నొసంగిన వర
ములభంగములుఁగ । నప్పుడుసఫలంబులయ్యెనటంచునా కమలసంభవుఁడ
తికౌతుకమున । కోటిలింగంబులుసూటిగామధుకేశు చుట్టు ప్రతిష్ఠించె
జూడనందు । ముఖముగల్గుటచేత ముఖలింగమనియును ముఖ్యమౌటను
దగముఖ్యలింగ । మనుచుదేవర్షిగంధర్వయక్షసిద్ధ । చారణాదులు వే
డ్కతో సన్నుతించి । రనఘుయాలింగరాజదర్శనమువలన । ముక్తిగల్గు
టచిత్రమే మునివరేణ్య॥ (వ) ఆసమయంబుననంభోజసంభవుండు ప్రా
సాదాదిసకలనిర్మాణచాతురీధురీణుండగు విశ్వకర్మను సాదరంబుగాఁ
బిలిచి ముచ్చటరమణీయంబగు నొకపురంబును సువర్ణ మణిమయం
బులగు దేవాలయంబులును నిర్మింపుమని నియోగించిననతండు॥ (క) శ్రీ
కరమువివిధగృహా ర । త్నాకరముసమస్తమంగళాన్వితమునుచా । మీ
కరమయగోపురయు । క్ప్రాకారాంచితముపురముకల్పించెఁదగన్॥ (సీ)
అచటివిప్రులుచతురాస్యులౌటరిదియె వాణిమనోహరత్వమున నెసఁగ । స

చటి రాజకుమారులఖిలశాస్త్రజ్ఞులై ధార్మికులగుట చిత్రమె దలంప। న
చటియూరుజులిందిరాభ్యుదయావాసులయ్యు రత్నాకరులగుటకరుదె।
యచటియంఘ్రిజులు ధాన్యసమృద్ధిదనరుటకబ్రమె హాలరేఖలలరుచుండ।
నచటిగజములు దానగుణాంచితంబు । లగుటవింతయె మాతంగజానుగ
ములయ్యు। నచటివాజులు గంధవాహంబులగుట । కబ్బురమె సుమనో
గతినరుగుచుండ। (చ) పతికమలాసనుండనుచు భావములో దలపోసి
యాసర । స్వతికమలాకరాకృతుల వర్తిలుతత్పుర భూసురేశ్వర। ప్రత
తినిజెందెకానియెడ బన్నరుతద్వదనంబులఁగలస।చ్ఛ్రితిలతికాహితామి
తవచోరసముల్ ప్రవహింపుచుండుసే॥ (ఉ) ఒచ్చెముగా దిగంబరు
నకోడితదంగనజూచినవ్వవె । స్నిచ్చిగతాస్త్రిదైమరియు హీనత వేడి
తదర్పితాస్త్రిడై । దెచ్చెకళంకమిందునకు దివ్యతదన్వయమందు బుట్టి
వి।వ్వచ్చుడటంచు మెచ్చరనవద్యులు తత్పురరాజనందనుల్॥ (చ) ఇలనా
కకాలమందు తనయిచ్చువితీర్ణికి నానలేకగ । జిఁలుచు ఘనుండురత్న
నిధిచెంతకులాఘవమొప్పసేగున । వ్వలకనివానిమెచ్చరు ప్రపూర్ణమ
ణీముఖవస్తువైభవో। జ్జ్వలులనిశప్రదానగుణవంతులుతత్పురవైశ్యులెం
తయుఁ॥ (ఉ) సారసవైరివైజకర సంగతిరేలనిబద్ధసేతువి। స్తారనిజా
శ్మము ల్గరగ జాలొనజేయగ తజ్జలాప్తికే। దారములందుశాకసము
దాయమనారత ముస్ఫలింపగా। కోరరునీరదాగమము క్షోమలధాన్య
సమృద్ధినంఘ్రిజుల్॥ (క) ధారుణితదీయనామము । లౌరా సార్థ
కములయ్యె ననిజనులెన్నం। గారాజిలుచుండహితాం। భోరుహవన
వారణములు పురవారణముల్॥ (క) పరరాజమండలోజ్జ్వల। కరహే
తులకెదిరినమవగలతమగతితో । దొరయేతద్విముఖతదగు । శరజాత
ములనుచునగు నచటిసైంధవముల్॥ (క) ఉరుజవనచక్రధారా। పరి
మృదితతమస్ఫురద్విపక్షగళములై । పరమసుధావనవిలస। ద్ధరిగతుల
చరించునచటియరదములరయఁ॥ (గీ) వజ్రిముఖులప్పురీభటవర్గవి
క్రి। హోద్ధతికిడెందమున భీతినొందిదిక్ప। తిచ్ఛలంబున నాకొంకక్రొ

దికుఁగనకును । జేరఁగానన్యులనువేరె జెప్పనేల॥ (సీ) కచభారఘనఘ
నా ఘనరుచుల్వ్రేలసిల్ల నాననేందుద్యుతు లమరుటయును। చపలాసదం
దిగ్కాంకురములుంసిగుడంగ నేత్రపద్మంబులు నెగడుటయును। మధురవా
కట్టలకంఠ మండలిచెలగంగ నోష్ఠపల్లవకాంతు లొప్పుటయును। చారు
గోమలతాతమోరేఖలుదలిర్ప కుచకోకములుకవ ల్గూడుటయును।భూ
రిలావణ్య జలధులుప్పొంగుచుండ। గురుకటిస్థల పులినముల్ మెరయుట
యును।హృద్యతంబని జూపరులభినుతింప। రమణులలరుదు రప్పురరాజ
మునను॥(సీ) సుమనంబుగలదెయోం సుందరికలదంచు నలరుగొమ్మకువేరె
తెలుపనేల।సూనగుచ్ఛంబులు జూపవెయొట్లుబ్బు కాంతపసం తొపకాయు
నకును। కేలిపంకేజము కేలదాచెదవింతి సరసులకదిదాచ సరసమగునె।
చెలికల్వచాలు దాచెదవేల వెలయించు నక్షత్రమునకును దాచంగఁజనునె।
యనుచుభావనిగూఢ వాక్యములబలుకు।పల్లవులతొ తగుచిత సంభాషణ
ముల।గరగజేయుచు ప్రౌఢలై పిఱుఁదుచిట।నప్పురియుపుష్పలావిక లాపుర
మున॥అప్పురంబున॥(ఉ)అంబికభక్తినంబు జభవాదులుమెచ్చఁగ విశ్వకర్మ
పొ్రిథకాంచుగిరీసు కాతని కతిప్రియమొప్పగ నేర్పుతోడని।ర్మించెసుధాత్మ
కాంచన మరీచుల హేమ ధరాధరంబున। న్మించువెలుంగునొకట కమనీ
య మహాన్నతి దివ్యధామముల్॥(క)ఒకకొఁక దేవాలయమునను।సకల
నలింగములకెల్ల తగనిమ్మించెన్.ముకురఁపతో తనకౌశల।ముఁటఁబలభ
వాదిదివిజు లభివర్ణింపన్॥(క)ఘనుఁడింగేశ్వరుఁడప్పుడు।విధిసురగణమాది
సురలు వివిధసపర్యా విధులొనరిచినుతంభో। నిథకేలుచు నదిగొన్న
నిలయంబులకున్॥(వ)అనియిట్లు షణ్ముఖుండు చతుర్ముఖ వరానుగుణం
గంధర్వశాపమోచన కారణంబగు నిజయంతిక్షేత్రోన్నతిప్రకారం బు
గస్త్యునకెరింగించెనని మరియును।(క)నిరవధికభక్తజనస్తుత । పరమఘ
యుంకరమహాఘ పంచకయుగపుష్కరతానుభావసూచక।నిరుపమనిజచం
చవదన నిజేశమదనా॥ ... ❁

మాలినీవృత్తము.

స్మరతిమిరపతంగా మానిహృత్పద్మభృంగా। కరఘటితకురంగా గర్వితారాతిభంగా। సరయవృషతురంగా సద్విభూత్యంచితాంగా। నిరుపమముఖలింగా నిత్యశుద్ధాంతరంగా॥ ... ... -౫౦

గద్యము.

ఇది శ్రీరామచంద్ర కరుణాసుధారస సంవర్ధిత సరసకవితా
లతాశ్రిత హితజనకల్పభూజ కాకరపర్తి కులార్ణవ
పూర్ణ ద్విజరాజ తిరుపతిపాత్ర కవిరాజతనయ
కృష్ణయాహ్వయ ప్రణీతంబైన
ముఖలింగక్షేత్ర మాహాత్మ్యంబునందు
ద్వితీయాశ్వాసము.
శ్రీముఖలింగేశ్వరార్పణమస్తు.

శ్రీరాములు.

శుభమస్తు - అవిఘ్నమస్తు.

ముఖలింగక్షేత్రమాహాత్మ్యము, తృతీయాశ్వాసము.

శ్రీరాజితరజతాద్రివి। హారమనోహారభుజంగహారలసన్నీ। హా
రపటీరవిశుద్ధశ। దీరధరిత్రీశతాంగ శ్రీముఖలింగా॥ (వ) దేవాయన
ధరింపుము శౌనకాదిమునీంద్రులకు సూతుండిట్లను నవ్విధంబున నవిము
క్తసమంబగు జయంతీక్షేత్రోత్పత్తిప్రకారంబాకర్ణించి వెండియు శం
ఖసంభవుండు తత్క్షేత్రమహిమయు నచటి తీర్థవిశేషంబులు తెలియ
నడుగ నతనికి షణ్ముఖుండిట్లనియె॥ (క) అనఘజయంతీక్షేత్ర। మ్మున
గలమాహాత్మ్య మెవడుపొగడగనేర్చున్। వినునేను షణ్ముఖుడన।య్యు
నుచాలనొకించు కంతయును వర్ణింపన్॥ (గీ) అయిన నెమ్మదిదోచి
నయంతనీకు। జెప్పెదనువిను తన్మహాక్షేత్రమునకు।నాల్గుయుగములగ
ల్గిన నామధేయ। ములును తన్మహిమయు తీర్థములు మునీంద్రా॥(గీ)
క్రిమముతోడను గోవిందకాననాహ్వ। యంబుమధుకేశ్వరమ్ముజయంతి
యు ముఖ। లింగమనిచెప్ప బరిమె నభంగముగను। కృతయుగాది
యుగంబుల నతులచరిత॥ (గీ) ముక్తకరియట్లవంతీప్రముఖపురముల।
కీకటమ్ములగయయు వీక్షింపకొంక। ణములగోకర్ణమెట్లట్లనంగళింగ।
దేశమందున తగుజయంతీపురంబు॥ (క) పంచక్రోశాత్మకలిం। గాం
చితమైవెలయు నమ్మహాక్షేత్రమునన్। కాంచనగర్భ ప్రముఖులొ।కిం
చుకవర్ణింపలే రహీనచరిత్రా॥ (గీ) జగతిముఖలింగ ముఖముశ్రీశైల
శిఖర। మునుగనిన భక్తితోనవిముక్తకమున। తనువు విడిచిన నేటు
వంటి జనులకైన। మానినాయక మరియు జన్మంబుగలదే॥ (గీ) పా
పనాశకరంబులై ప్రబలుచుండు। నేన్లింగంబు లవనిపైనెసగుచున్న।
లింగములజూడనీముఖలింగ మెపుడు। ముక్తిదంబగు లింగంబు మునివరే

గ్యా॥ (క) హాసిస్త్వని సుము జయుం । తీనగరేశుని కళింగదేశీయజన।
ల్యాని నటను చిత్రం । బౌనస్ఫుము పుణ్యకామములయిదగు దురిలక॥
(క) ననమహాగద్యాస్సేరం । బునఘవిగలపుణ్యతీర్థములు తత్క్షేత్ర।
మ్మునపేరు దెంచుటచేనది । యనఘంబై వెలయుచుండు నవనిసురేంద్రా॥
(వ) అనినవిని కుంభసంభవుం డిట్లనియె॥ (క) తారయజగన్ఘనని యూ
నతి । నేయేతీర్థంబులచటి కేతెంచెనో గక । యేయే నామంబులతో।
నేనే స్థానములనుండు నానెరింగింపుమనక॥ (క) విని శిఖివాహను డిట్లను ।
నను నునెంబై నయాజయంతిక్షేత్ర । మ్మునగలతీర్థము లన్నియు । న
నఘంబులకొక్కని గు కల్పనకిపత్తై నక॥ (క) మునిచరపంచక్రోశం। బు
నలొకగోష్పదమాత్రభువన మెచటగ । లినినదియు పాపశోధక । మన
ఘంబగుజూడ సందియము లేదనఘా॥ (వ) అనిమరియు జంబూతీర్థం
బును కోటితీర్థంబును సోమతీర్థంబును సూర్యతీర్థంబును కౌబేరతీ
ర్థంబును మార్కండతీర్థంబును పిశాచమోచన తీర్థంబును పక్షిమోచన
తీర్థంబును పద్మసరస్తీర్థంబును హన్మసంజీవనతీర్థంబును మలవిమోచనతీ
ర్థంబును పుష్కరతీర్థంబును హంసతీర్థంబును గయాతీర్థంబును చ
క్రతీర్థంబును మొదలుగా నేతాదృశతీర్థంబులనేకంబులు గలవందు
కతిచిత్తీర్థస్థానంబులును తత్తీర్థప్రతిష్ఠితలింగనామభేదంబులు సుతీ
ర్థమాహాత్మ్యంబులును జెప్పెద తచ్ఛ్రవణమాత్రంబున సకల పాప
క్షయంబగుం గావున వినుమని యిట్లనియె॥ (క) జంబూతీర్థము ము
ఖలిం । గమ్మునకుం దక్షిణమునగలదచ్చటస్నా । నంబొనరించిన నతీసు
.. । భంబుగనగు వాజపేయఫలము మునీంద్రా॥ (వ) అనిన విని కుం
భసంభవుండు తత్తీర్థంబున కెవ్విధంబున జంబూతీర్థంబని నామధే
యంబు గలిగె తత్సామర్థ్యం బెరింగింపుమనిన విని తద్వృత్తాంతశోభి
తంబగు పురాతనేతిహాసంబు వినుమని గుహుండిట్లనియె॥ (గీ) తొల్లి
సంతతనిరసిత దురితసంచ । యుండు వేదవేదాంతతత్వజ్ఞుండు స్వప్రభుం
డు దేవవ్రతాఖ్యుండు భూసురుండు । డేజరిలుచుండు కాశ్మీర దేశ

సుందు॥ (క) అతఁడు కుటుంబకలహంబున । వ్యసనంయుతుఁడగుచు న
ఖిలవిశ్వంబునకా । శ్వతమని శాశ్వతగతికై । సతతంబును తీర్థయాత్ర స
ల్పుచు నంతట॥ (సీ) కాశీకురుక్షేత్ర కాంచీగయాప్రయాగ ద్వారకా
వంతికావిలాఖ్య । భాగవాశ్రమభరద్వాజాశ్రమైకామ్రపుష్కరపౌరు
షపుండరీక । నైమిశమధురాదినానావిధక్షేత్రములు జూచి శ్రీశైలమును
భజించి । శ్రీశైలకంతుని సేవించి భక్తితో చిరకాలము చట వసించి మొక్కల
సాధుఫలకాంక్షియగుచు ననంతమైన । ఘనకుసుమకుజావళిసందోహ ఫలభ
రాన । తామ్రశాఖాసముత్కరం బంతరిక్షు । చుంబి జంబూధరిత్రీరు
హంబుజూచె॥ (గీ) జూచి తత్సుగారోహణమాచరించి । యతఁడు తత్ఫ
లనాలవేడక ననుభవించి । వానిబీజములు మ్రింగవాని క్రింద । తపము
సేయు దూర్వాసునైన నపుడు బడఁగ॥ (క) ఆతఁడు తత్పతనంబున । నాతత
కోపాతిమస్సహస్వాంతుండై । యాతరికృతాపరాధకు । నాతని పంచ
మతనొందుమని శపియించెను॥ (క) ఆశాపంబున నాద్విజు । డాశాఖం
డిగ్గి తప్పదానతశీర్షుండు । డైశమియింపుము కినుకము । నీశాయని వేడ నా
తఁడిట్లని పలికెను॥ (క) వినుమూర్ధమద్వచనం । బనివార్యము బ్రహ్మ
కైన నట్లగుటను నీ । కును దప్పదనుచు తన్మో । చనవిధి నెరిగింతు నట్లు స
ల్పుము విప్రా॥ (గీ) ఈవిటరిపును పరకాష్ఠమునీవు బూని । తీర్థయాత్ర
జరుపుమే తీర్థసేవ । నిదిసపల్లవమగునప్పుడీవు శాప । మోచితుడవని
బల్కి రామోదమొంది॥ (మ) ధరణీదేవుడు వానియాజ్ఞను వెసన్ తాపీ
పయోష్ణీచిదం । బరకాళేశ్వర వేంకటేశతమసాభాగీరథీ కాంచిభా । స్కర
రజాపంచవటీసరస్వతిశ్రీ కాంతోద్భవాగౌతమీ । సరయూముఖ్యనదీ
నదంబుల కృతస్నానాద్యనుష్ఠానుడై॥ (వ) మరియు ననేకతీర్థంబులకే
గి గతదియాంబుఫలయం దాజంబూతరుశుష్కదండంబు ముంచుచు నతం
డును కృతస్నానుండై యెందునన త్తాపసోత్తమభాషిత ప్రత్యయంబును
గానక నత్యంతదుఃఖాక్రాంతుండై తనమనంబున॥ (క) ఇకచండాలత్వ
మిము । క్తికి నేమియు సేయువాఁడ దిరముగ మునివ । ర్యుడు దెట్లు పలెకెన

క్షే| సకలక్షేత్రాటనంబు సల్పితిభక్తిన్॥ (క) తాపసనాథసమాగత। శాపప్రతీకారతీర్థసారంబుమన। స్తాపముదీరగనంబడ। దేపథమున జరుగువాడ నికనేననుచున్॥ (వ) వెండియు శ్రీశైలాభిముఖుండై యరుగుచునంతట దైవవశంబునసీజయంతీక్షేత్రంబునకుంజేరి॥ (ఉ) అమహీదేవుడాశ్రితజనాంతరభీష్టఫలప్రదాయక। శ్రీముఖలింగనాయకుభజించి తదంతికదక్షిణావనీ। సీమనుగన్గొనెస్వసుల జీవనధామమునబ్జ సంపదా। రామమునధ్వగశ్రమవిరామమునాకరసరోలలామమున్॥ (చ) కనుగొనిఘనసత్తముడు ఘుమఘుమంబున కప్పుడందుమ। జ్జనమొనరించి వెల్వడియుసామ్యనిజాంగ విభావయంబునన్। తనతన పల్లవాంచితము దంతముజూచికదుస్మనంబులో। ననంతరలబ్ధసమ్మదము నానుచువిస్మయమొందియాతరిన్॥ (గీ) ముందు నానావిధక్షేత్రములను దిరిగి వానిమహిమలుజూచితి వరుసతోడ। నెందుగనబడదరయంగనిట్టిమహిమ। దైవవశమునసిచిత్రకృత్యమునబడితిని॥ (క) అనిసుధామర వర్యుడు। తనమదిచింతింపుచుండ తత్సంశయమో। చనమునకై తతాలి। బున వెల్వడెనింగతిన్నభోవాణివెసన్॥ (క) ఎందుకు సందియముధరా। బృందారకపూజితమ్మిదిమునుగారీ। నందనశ్రీనూలఖాతం। బందునతైన్నీనూలమను సమాఖ్యవెలంగున్॥ (క) ఈతీర్థంబునహిమవ। న్నాథుండుగలడు జంబూనాథ। ఖ్యాతినిసంతతమునునీ। వాతనిసేవింపుభక్తి నటనీవిబుధా॥ (క) ఏవంవిధసంజాతన। భోవాణినివినియతండు పూతాత్ముండై। పావనుడగు నద్దేవుని। సేవించినిజాలయంబుజెందెన్నగుడన్॥ (క) మునివరయుదితతారకణ।మునజంబూ తీర్థనామమునరంజిలుగా। వునదీనిసేవదుసేవిం। చునావానికి నఘములేదుసుమ్మమునీంద్ర॥ (గీ) ఈసరసియందు శ్రావణమాసమందు। కృష్ణపక్షచతుర్దశినేజనుండు। మునిగజంబూపతికి పూజలొనరసేయు। నతనికాతడుప్రత్యక్షమగుమునీంద్ర॥ (క) మునివరనీకతిగోప్యం। బును జంబూతీర్థసారమును జెప్పితిదీ। నిసేవదుభక్తినిచదువున్। వినునతని

కిగల్గుము క్తివృషకేతుకృపన్॥ అనిమరియును॥ (క) వనజాహితు డొక
కాలంబున నచ్చటమునికి శాపము క్తుండయ్యె। న్వినుమంతయు నెరిగించెద।
మనమలరగ కోటితీర్థమహిమ మునీంద్ర॥(క) అనవిని శంకరతనయుం। గనివ
నజాహితునకెట్లుగలిగెను శాపం। బనఘ యెరిగింపుమెవ్విధ। ముననొందియు
నతఁడు శాపముక్తుండయ్యెన్॥(వ) అనిన నతండమ్మునివర్యుం జూచి శ్రీవ
మాత్రంబున నఖిలదురితనిరాసంబుగావించు సనాతన విదితగుణవ్యాసంబు
గు నితిహాసంబు వినుమని యిట్లనియె॥(సీ) కైలాసమను నొక కాలంబు
నందు రుద్రాణీమహేశ్వరుల్ తాండవంబు। సలుపుచుండంగ పద్మ సంభ
వకేశవ వాసవాద్యనిమిష వర్గములును। యక్షగంధర్వ విద్యాధరగు
హ్యక చారణకిన్నర సంఘములును। వివిధశేషాదిదర్వీకరుల్ తుంబురు నా
రదుల్ సనకసనందనులును। కశ్యపుఁడును మార్కండేయ గౌతములును।
వామదేవుండు భృగుభరద్వాజమునులు। మొదలుగా నెల్లవారలు ముద
ముతోడ। వచ్చిరచటికి తద్వైభవంబు జూడ॥(క) అమరుల కోలాహలము
లు। ప్రమథమృదంగాది వివిధ పటుతరసంరా। వములందద్గిరియుగుహా। స్యా
ములం బ్రతినిస్స్వనములు సల్పుచునుండెన్॥ (గీ) అపుడులంబోదరుఁడు
మూషకాధిరూఢుఁ। డగుచు నిజగురునీక్షింప నరుగుదెంచు। సమయమున
దేవ సంఘర్షణమున నతఁడు। మాగణించుకయును లేక మహి బడంగ॥
(క) వనజాహితుఁడప్పుడు గను। గొనినవ్వగ నెరిగి గజముఖుఁడతిరౌద్రం।
బున నతనిం జూచి శపించె। నుసితకుష్ఠమునకడు కృశింపుమటంచున్॥ ఇట్లు
శపియించిన॥(గీ) వినిసరోజవైరి వెండియు నతనికి। శాపమొసగనపుడు
చాలియుండె। సద్గతిప్రవర్తి సకలకళాన్వితు। డగుట తనదు తప్పు నాస్మద
లచి॥(గీ) ఏమిసేయలేక నీశాపమోచన। మాచరింప హరిహరాదులకు
ను। చాలదుర్లభము విచారింపగానెట్టి। వారికితఁడు విఘ్నకారియగుట॥
(క) అనియోషధీశుఁడయ్యును। ఘనతరతత్ప్రతివిధానగతి దెలియకనె।
మ్మనమున వగచుచునతనిం। గని వేఁడుచు నిట్టులనియె కరుణదలిర్పన్॥
(క) కించిదపరాధమునకుపరి। పంచితదోషమున నిట్లు బహుతరదో

షా । భ్యంచితగుణునిగ గనిశపి । యించుటధర్మంబె పార్వతీశ్వరత
నయా॥ (గీ) పంకజవిరోధినయ్య నీపాదపద్మ । ములను మదియందు
నిర్వైరముగభజింతు । కరుణ నీశాపముక్తిమార్గమును దెల్పు । మ
నియనేకవిధంబుల నభినుతింప॥ (సీ) వినివినాయకుడిట్టు లనియెనాతని
చూచి వినుమోనిశాధిప వేడుకతోడ । భూరిమహేంద్రాద్రి పొంతను
ప్రవహించు వంశధారాతీరవసుధయందు । దేజరిల్లెడు జయంతీక్షేత్ర
మున నిర్మలంబగు కోటితీర్థంబుగలదు । మును బ్రహ్మ ప్రార్థించుట
నుకోటి పుష్కరాద్యఖిలతీర్థములు గంగాదినదులు । నచ్చటికివచ్చ
చుండు ప్రత్యబ్దమందు । మాఘమాసంబులో గానమహినిగల్గు । నఖిల
జనులకు నదిముక్తి నిలయమగుచు । కోటితీర్థంబనంబడె నాటనుండి॥
(క) ఇలగలతీర్థములన్నియు । గలవచ్చటికేగినీవు కడుభక్తిం దజ్జ
లములమునిగినవేగమె । తొలుతటిరూపంబు వచ్చు తోయజవైరీ॥ (క)
అనిపలికి తారశైలమ్మున కతడరుదెంచి శివుని ముందర తనవ । ర్తన
మెల్ల దెలిపె డెందం । బున నతనికి ఖేదమోదములు బెంపారన్॥ (గీ) అ
బ్జవైరియున్ జయంతీమహాక్షేత్ర । మునకు భక్తినరిగి ముఖ్యలింగ । ము
నకు దక్షిణమున దనరెడు కోటితీ । ర్థమున మునిగి విమలధాముడ
గుచు॥ (క) మరియు నతడందుననుగుచు । నుతతరతపమాచరింపుచుం
డగనిశలన్ । గురుతిమిరాక్రాంతములై । కరమరుదుగ జగములుప్రకా
శములవ్వేన్॥ (క) ఆసమయంబున భయపడి । వాసవముఖ సకలదివి
జవర్గములుచిత్తో । ల్లాసమెలర్పగ మేరుశ । రాసను బ్రార్థించి యను
పనతడు సదయుడై॥ (క) వనజారియున్నకడకుం । జననతనింజూచియా
నిశానాథుడు భక్తిని యర్ఘ్యపాద్యముఖపూ । జనముల నొనరించి
యిట్లు సన్నుతిజేసెన్॥ (చ) హరగిరిజామనోహరగజాసురశాసనధూ
ర్జటీజగ । ద్భరణసమర్థభర్గవృషభధ్వజవార్థినిషంగకుంభినీ । స
రశరణాగిరీశ శివదానవవైరి సుసేవ్యశూలిశం । కరపురవైరిశర్వ శి
తికంఠవినీతివిలుంఠనోత్సుకా॥ (చ) శమితసమస్తదోష సుమసాయక

దర్పక మోఁకటిఁ ధామసం। యమిహృదయస్థ శూలిశరదంబుధరోపమ
గాత్రధూర్జటీ। ప్రమథగణాధినాథగిరిరాజసుతాధవ నాగకంకణా।
కమలభవారిసేవ్య శితికంఠవినీతి పిలుంతనోత్సుకా॥ (క) ఈవిధమున
ఘటితాంజలి। నైమి వినుతింపఁగ కృపాసమన్వితుఁడు మహా। దేవుండతనిం గ
నియెం। జైవాతృకగోరువర మొసంగెదననినన్॥ (వ) విని యత్యంతా
నందంబున నిందుండమ్మహాదేవుతో నిట్లనియె॥ (క) భూపాధిపనుతభుజగ
విభూషణ భవదుత్తమాంగమున సంతతమున్। భూషణములకెల్ల
నుస। ద్భూషణముగ నన్నునీవు బూనుము శర్వా॥ (వ) అనిన నమ్మహాదే
వుండిట్లనియె। (క) వనజాతాహిత మోదము। దనరఁగ నిన్నవ్విధమున ధ
రియింతుఁ దలన్। విను మొకటి యీ క్షేత్రము। గనఁగ నతిప్రియము నాకు గా
వున చంద్రా॥ (క) నీవు నొక లింగ మిచ్చట। పావనముగ నిల్పి చనఁగ వల
యునని మహా। దేవుఁడు పలికెఁ జనన్విని। జైవాతృకుఁడట్లఁ జేసి జనియెం ద్రి
దిన్॥ (గీ) అట్లు సోమప్రతిష్ఠితంబగుట నచట। నెసఁగునది మానివర్య
సోమేశ్వరాహ్వ। యంబున వెలుంగు తత్పూజనంబొనర్ప। దుస్తర
క్షయరోగంబులస్తమించు॥ (గీ) మౌనిశేఖర శ్రావణమాసమందు। సోమ
వాసరమునను తత్సోమలింగ। పూజనమొనర్చు నెవ్వఁడు భూరిభక్తి। న
తఁడు తచ్ఛివమయుఁడగు నమలచరిత॥ (గీ) ప్రథితసోమేశ్వరుని పురోభా
గమందు। వేణుగంగాతటంబున విమలతోయ। భాసురంబును వివిధపా
పప్రణాశ। నంబగుచు నొకటి సోమతీర్థంబు గలదు॥ (క) శివమగుతత్తీ
ర్థమునను। దవగాహ మొనర్చి యెవ్వఁడా సోమేశుం। బ్రీవిమలమతి ద
ర్శించిన। నవిరళతత్పాతకంబులణఁగు మునీంద్రా॥ (వ) మఱియు నొకటి
విశేషంబాకర్ణింపుము॥ (గీ) అలఘుసోమేశభీమేశ్వరులకు నూటి। నాగ
నుత్తరదక్షిణభాగములను। దనరుచుండు స్వప్నేశ్వరాఖ్యను నిశాంత।
పావనంబగు లింగంబు భవ్యచరిత॥ (క) అనుపమతద్దర్శనమున। ననఘా
దుస్స్వప్నదోషమణఁగు జనులకున్। వినుతత్ప్రభావమంతయు। వినుపిం
తు నవిస్తరముగ వేడ్కఁ గలిగినన్॥ (సీ) అద్వితీయశ్రవణద్వాదశీవాసరం

బలప భక్తిశక్తులంబు దనర । నియమంబునం జితేంద్రియుడు జితాసనుండగుచు నే మాసప్రుకపటికేగి । దివసాంతమందు తచ్ఛివపూజవిధివత్ప్రకారంబుగా జేసి కౌతుకమున । స్వప్నేశ్వరో మమస్వప్నే తుకథయే చ్ఛుభాశుభ మనుమంత్రమాహాత్మ్యమందు । భజనసేయుచు నిద్రింప భర్గుడతని। స్వప్నమందాదరమున సాక్షాత్కరించి । యపుడు జెప్పు శుభాశుభంబ ననుచరిత । దీనిసామర్థ్యమెవరికి తెలియవచ్చు॥ (క) సదయతనీకెఱిగించితి । నిదిపరమరహస్యలింగ మెవరెఱుగరిల । స్మదిదలప నిహపరసుఖ। ప్రదమగు దర్శనము సేయువారలకెల్లన్॥ (క) మరియొకకోటి వినుము తెదు । త్తరముగ ముఖలింగమునకు దగ్గరభీమే । శ్వరలింగము గలద దెసుం। దరముగ భీమప్రతిష్ఠితంబు మునీంద్ర॥ (వ) తద్దర్శనమాత్రంబున సర్వదానఫలంబును సకలదురితహరంబునగు నని యిట్లనియె॥ (సీ) ద్వాపరంబునదుష్టదండనంబొనరించి భూభారమణంప నంభోజభవుడు। భగవంతునవ్యయు పద్మాత్ము బ్రార్థింప నమ్మహాత్ముండు నత్యాదరమున। నింద్రాదిదివిజుల నీక్షించి భువిని నిజాంశంబులను పుట్టుడనుచు బలికె।యువనిపై తాను కృష్ణాభిఖ్యుడయించె యమపవనేంద్ర దస్రాంశములన। జాతశత్రుండు భీముండు సవ్యసాచి । నకులసహదేవులను మహాత్మతులు సుగుణ । మతులు బుట్టిరి కొందరు మఱియునపుడు । క్రతుభుగంశములనుబుట్టి రతులచరిత॥అంత॥ (క) లీలావతారుడై శిశు।పాలాదుల దునిచి భూమి భరమణచుచు గో । పాలశిఖామణి సేవక । జాలమ్ముల బ్రోచుచుండె సదయుండగుచున్॥ (గీ) ధర్మరాజాదులును భూరిధర్మ మెసగ।రాజసూయాది వివిధాధ్వరములుజేసి । పుడమిసతికి తిర విక్రమంబులు జెలంగ । నఖిలరాజ్యానుభూతులనలరుచుండె॥ (సీ)ఒకనాడు శకునిదుర్యోధనకృతకృత్రిమద్యూతమున నోడి మహితరాజ్య। సంపదల్విడిచి యజాతశత్రుడు మహాబలుడయ్యు సమయంబు సలుపభీమ । పార్థాదిసహితుడై పండ్రెండు వర్షములు వనవాస మజ్ఞాతవాస మొకటి । సంవత్సరము సేయ జని విక్రమంబున శరభ శార్దూలకేసరి

వరాహ । కాసరాచ్ఛభల్లాదిమృగప్రకరంబు । విపినములసంచరింపుచువి
విసదైత్య । దర్పమడగుపుదనుపర్వతములజాడ । నరుగుచుమహేంద్ర
భూధరమధిగమించి॥ అప్పుడు॥ (ఉ) తమ్ములజూచియిట్లనియె ధర్మ
జుఁడీనగమెన్ననేత్రప । ర్వమ్ముగసర్వపుష్పఫలవారి సమగ్రత నిందుమౌని
సంఘమ్మువసించుసంతతము గాన్పనకొన్నిదినమ్ములీనగా। గ్రమ్మననుం
డయోగ్య మనగా నృపుచిత్తము వచ్చినట్లుగన్॥ (గీ) వారలందరట్లువ
సియించితత్సమీ । పమునవున్నపర్వతములవెంట । నరసికొనుచు తమ
కునభ్యవహారార్థ । మరిగిపద్మనాభ గిరినిజూచి ॥ (ఉ) ఈనగవైభ
వాతిశయమెన్నగశక్యమె ధాతకైనజాం। బూనదరౌప్యరత్నముఖభూ
రిమనోహరవస్తువిస్ఫుర । త్సానుచరన్మరుద్దనుజచారణకిన్నర సిద్ధసాధ్య
సం। తానసమృద్ధినొప్పు వితతంబగుమేరునగంబు కైవడిన్॥(చ) సకలచ
రాచరాంచితరసాతలయంబున గల్గుపర్వత। ప్రకరములో మహోన్నతి
నిభాసిలునైజసమాహ్వయంబుసా । ర్థకముగజేసియొప్పు వసుధాధర
మానిదిగాకయున్నకోం । కకనిఖిలావనింజులకగానెటుబూను ఫణీంద్రు
డెన్నగన్॥ (సీ) అనిసన్నుతింపుచు నందరుతచ్ఛిఖరారోహణ మొనర్చి
యందునీలనీరదసంకాశునిఖిలలోకాధీశు మునిమానసావాసు కనకవా
సు। వేదాంతవేద్యునివివిధదేవాద్యునియాత్మవైశద్యగమాతిహృద్యు। పం
కేజలోచను భవబంధమోచను కారుణ్యమూర్తిని విదూరితార్తిని। భాను
కోటిసమానాభు పద్మనాభు । జూచివైకుంఠమట్లనిచ్చోటనేమి। సంగ
తిజనార్దనుండు సాక్షాత్కరించె । ననుచునద్భుతపడుచుండు నవస
రమున॥ (సీ) ఆకాశవాణియిట్లనియెనో రాజన్యవరులార యీధరాధ
రసమీప । మునను పశ్చిమభాగమునముక్తిదాయకంబగు జయంతీక్షేత్ర
మలరుచుండు । తత్పాలకతజనార్దనుడింపువసియించెగాన మీరిపుడి
మ్మహానుభావు । బూజించితత్క్షేత్రమునభక్తినొకలింగమును ప్రతి
ష్ఠింపనమోఘువాంఛి । తార్థములుగల్గుననవారలట్లజేసి । యరిగశత్రు
వులనుగూల్చియచ్యుతాతి । సఖ్యమునవెండియునునైజసకలరాజ్యసంప

డలనొందిరందరుసంయమీంద్ర॥ (గీ) మహితముఖలింగసోమేశ మధ్య
మునతదగ్రజునియాజ్ఞ గైకొనియపుడుభీమ । సేనుడీలింగమును బ్రతిష్ఠిం
చెగాన దనరుభీమేశ్వరాహ్వయమున మునీంద్ర॥ (క) భీమేశ్వరునర్చిం
చిన భూమిస్వవిశిష్టసౌఖ్యములనొందితుదిన్ । దామోదరుసాయుజ్యం
బేమానక వైన నెందు నిదినిజమనఘా॥ (క) దమితాంత రహితవాచం
యమజంబూతీర్థపశ్చిమావనికాభా । గమునందుసూర్యతీర్థం బమల
తరక్షీరసార్థమైకడునలరున్॥ (క) అనిపలికినకుంభజుపా । తనితోని
ట్లనిమొతీర్థ తత్త్వజ్ఞదయా । వనరాశిసూర్యతీర్థం బనునామంబెట్లు
దీనికలరెం జెపుమా॥ (క) అనియాతడునుతిపూర్వక । మునడిగిన చం
ద్రిమౌళిపుత్రుమదయతో । ననియెం గృతావధానత వినునీకుసవిస్తర
ముగ వివరింతు వెసన్॥ (గీ) కుంభసంభవకుంభాండసంభవుండు । సు
మదనాముండుసుసుదుండు సురవిపత్తు । డొకఁడునాడుమనంబునసుగ్ర
మూర్తి । నునిచిసహ్యామహీధరమునుభజించి॥ (సీ) ఏకపాదంబున
నేకాగ్రచిత్తుడై యఖిలజనుల్విస్మయంబునొంద । నిలిచిమనంబున నలి
కేక్షణునినిల్పివహాయుతంబు తపంబుసేయ । తత్తపోనలముచే నౌ
త్తమ్మునెచ్చెలి సంధ్యనొందకహృతచ్ఛవినిబరగ । శైలాహితాదిదిక్పా
లకుల్స్వస్థతజెందక చాంచల్యమొందిరపుడు । భక్తవత్సలుడగుభావభ
వవిరోధి । తలపగానిట్టిజగదుపద్రవము నెవ్వ । డాచరించెనునిర్భీతిన
సుచుతనము । దివ్యదృష్టినివీక్షించి తెలిసియతడు॥ (మ) ప్రమథుల్వెంట
బరాబరుల్సలుపగా భక్తాసురేష్టక్రియా । ప్రమదుండై వృషవాహనుం
డగుచుభాస్వత్కాననా సహ్యస । హ్యామహీభృత్తటమొందజూచి సుమ
దుం డవ్వేళనత్యంతహ । షణముచేవానికి వందనంబొనరిచెన్ సాష్టాం
గపూర్వంబుగన్ (క) భవుడంతటనియెనద్దా । నవుతోపుణ్యజననీదునన్యత
పస్ఫూర్తి లోకించిమనంబున । భవదిష్టంబొనరజేయవచ్చితిదైత్యా॥ (క)
కావుననిపుడెరిగింపుము । తావకవాంఛితమనన్మదంబునతడో । భావజ
హావమామకకాం । క్షావిధమెరిగింతువినుముకరుణదలిర్పన్॥గీ॥ సూర్యకో

టిసమప్రభాశోభితంబు। నొక్క దివ్యవిమానంబు నొసఁగుమనిన। దయదలిర్ప
గహరుఁ డవ్విధమున నన్నని। కిచ్చి నైజపదంబునకేగెనవుడు॥ క॥ ఆగాతుఁడుసుం
డుతద్యా। నారోహణమాచరించి హరిదశ్వమహా। దారతసహిం
పక్రాతని। జేరిట్లనిపలికెఁ నప్పుడు చిత్రంబొదవన్॥ (క) తేజోధాము
డనేనిక। నీజగదక్షిత్వపదము నీవుడు భజింతున్। భూజనులు మెచ్చ
ననిపం। కేజసఖుఁ జూచిపలికెఁ కినుకదలిర్పన్॥ (సీ) ఆసమయంబు
నకాసారభసఖోపాసకుల్ నియమసంవాసులైన। వాలఖిల్యాదితాప
సులాపలాశనసూరుల నీక్షించిపిరిలోను। భాస్కరుండితడని భావింప
జాలక తాపసహితులై రితపనుడంత। తనసమాహ్వయము సార్థకమై
జెలంగ తద్వ్యోమయానము చండధామమునను। తప్తముగ జేయనప్పు
డు దానవుండు। ధామశింబడె తద్యానతనాధరుండు। కలహభో
జనుడగుటను కామమైరి। కెరుకపడజేసెనభిమాన వేఘమీర॥ (గీ) అ
పుడుప్రళయాగ్నిసన్నిభు డగుచు హరుడు। కమలబాంధవుపైమహోగ్ర
హామదనర। నిజతృతీయాక్షికాంతుల నిగుడజేయ। దావసంతప్తపక్షి
చందమున నపుడు॥ (క) భూరిభయశోకవిచలిత। ధీరతచేనంబరము
నదిరుగుచునునిరా। ధాముడయిధారుణినిహా। హారవమెసగంగబడిమొ
నతిరభసమునన్॥ (క) అంతతెలివొందిగెవ్వనిహ్వా। దంతరమున నిలిపి
యిన్నహాక్షేత్రమునన్। వింతగవేలుసరస్వతి। పొంతనధికతపమొన
రిచ భూరిప్రసన్నుడై॥ (క) భానుడువెండియునై జ। స్థానంబునకరిగెన
దిమొదలుగానిదియో। మానీంద్రసూర్యతీర్థం। బైనెగడె సమస్త
రోగహరణంబగుచున్॥ (వ) అనిన విని కుంభసంభవుం డెవ్వండిందు
మునుకృతస్నానుండై విగతరోగుండయ్యె నని యడిగిన షణ్ముఖుండిట్ల
నియె॥ (గీ) తొల్లి కళ్యాణ చరితుండుతోయజారి। వంశభవుడుసత్య
వ్రతాహ్వయుడురాజు। ధార్మికుండయి పూర్వార్జితప్రకృష్ట। కు
ష్ఠరోగాప్తిసంతాకులితుడగుచు॥ (క) తనరాజ్యము విడిచివన। మ్ము
నదిరుగుచు శైవయోగమునసేతిధన। మ్మునకరిగెమునుగ నాతడు ఘన

కాంతిసిదనరి జనియెఁ గ్రమ్మరపురికిన్॥ (క) అత్యద్భుతముగనపుడా। స
త్యవ్రతువలనసకల జనులు దెలియుటకున్ । నిత్యముతత్తీర్థంబున । న
త్యంతము మునుగుచుందు రందరు భక్తిన్॥ (గీ) కానమునివర్య సప్త
మీభానువాస । రమునసేమానవుం డాదరమువహించు । స్నానమొన
రించు నతడనూనప్రభాస । మన్వితుండయి యిష్టసంపదలనొందు॥(క)
తిరముగనీతీర్థాంతిక । ధరనాదిత్యప్రతిష్ఠితంబయి కాంతి । స్ఫురితం
బగునాదిత్యే । శ్వరలింగముగనిది పాపసంచయ మణగున్॥ (క) మరి
జంబుకేశకోటీ । శ్వరమధ్యమునందు ముక్తిజనకము సిద్ధే । శ్వరలింగ
ముగలదదిసుం । దరముగసిద్ధప్రతిష్ఠితంబు మునీంద్రా॥ (క) ధాతల
మునసణిమాదివి । భూతులు సిద్ధించు నిత్యముగసిద్ధేశుం । జేతోవీథి
భజించిన । నాతడుకరుణింప దలఁ ధాత్రను గలడే॥ (క) మరియొ
కరూటి వానికిముం । దరగాయత్రీశ్వరాభి ధానంబునభా । సురమగు
లింగముగలదది । చిరసౌఖ్యము నొసగు పూజసేయుజనులకున్॥ (వ)
అనిన నగస్త్యుండీలింగం బెవ్వరుప్రతిష్ఠించె నని యడిగిన నతండిట్లనియె॥
(సీ) పౌలస్త్యుడొకనాడు భవ్యమౌనిజయంతీక్షేత్రమున కరుదెంచి
భక్తి । దనరంగకోటితీర్థము సమీపముననీషత్పశ్చిమప్రదేశంబునందు।
నిజరూపములవచ్చి నిర్జరుల్ తనయజ్ఞభాగముల్ భుజియించి ప్రస్తుతిం
ప । విధిపూర్వకంబుగ విశ్వజిన్నామమహాధ్వరంబాచరింప నతని కప్పు
డు । హరుడు ప్రత్యక్షమగుచు నీయజ్ఞమునకు । నేను మెచ్చితి పౌల
స్త్యనేటనుండి । యక్షపతివయి నాదు సఖ్యమున మెలగు । మనితిరో
హితుడయ్యె నయ్యవసరమున॥ (క) యక్షాధిపత్యవిభవా । ధ్యక్షుం
డైదీని నిలిపె నచట కుబేరుం । డక్షీణభక్తిని విరూ । పాక్షునికి ప్రి
యంబుగాఁగ నవనిసురేంద్ర॥ (వ) మరియును। (క) వినుదీనికి ప్రా
గ్భాగం । బునరత్ననగోత్తరముగ మునికులవర్యా । దనరును స్వ
ర్గద్వారం । బనుపుణ్యస్థాన మతిరహస్యం బగుచున్॥ (క) మను
జుండెవ్వడు మదియం । దనవధికజ్ఞాన మమరనచటమృతిబొం । ది

ఘనతసికి నెంతయు నవ్వ । గణనివాసను శాశ్వతముగ గలుగు మునీంద్రా॥
(వ) అనిన విని వెండియు కుంభసంభవుం డిట్లనియె॥ (క) భూ శ్రేష
తనయ సదయత । నాతత చారిత్ర మంకణాఖ్యానమువి । ఖ్యాతిగ తదీయతీ
ర్థం । బే తెరగున నుదయమొందె నెరిగింపుమనన్॥ (వ) వినిగుహుం డిట్ల
నియె॥ (క) మునినాథ మంకణేశ్వరు । ఘనమాహాత్మ్యంబు వినుము గలదొక
శైలం । బనవద్య పద్మనాభా । వనిభృద్దక్షిణమునందు వటగిరియనగన్॥ (క)
సకలమృగపక్షివృక్ష । ప్రకరావృత మయ్యు జూడ బహువటవిటపి । ప్రకటి
తమగుటను మునిసా । యకభువినది యెన్నబడె వటాద్రియనంగన్॥ (క) అన
ఘమగు తన్మహీధర । మున నొకసమయమున బ్రహ్మపుష్కరతీరం । బున
నుండి మంకణాఖ్యుడు । మునివర్యుం డొకడు వచ్చి మోక్షాశయుడై॥ (గీ) అ
గ్నిహోత్రపరాయణు డనుదినంబు । శాకభక్షకుడగుచు ననేక కాలమచ
టతపమాచరింపుచు నాత్మయందు । తనివిదీరక మరియు నమ్మునివరుండు॥
(సీ) నిరుపమ ద్వాదశాక్షర జాపకుండయి శ్రీపద్మనాభుని చిత్తమందు ।
ధ్యానంబు సేయుచు తన్మయత్వంబున నొడలెరుంగక కొంత తడవునకు
న । బుద్ధితుండయి తప స్సిద్ధినొందియు ప్రతి దినమివ్విధమున వర్తింపు
చుండి । శాకార్థ మొకనాడు జనుచు కంటకవిద్ధ శయమున శాక రసమ్ము
జిమ్మ । నప్పుడు గనితన దేహమునాద్రిసహిత । మగుచు శాకరసాన్విత మ
య్యెననుచు । ప్రమదమునను నటించు తపస్వికడకు । హరుడు వృద్ధమునీం
ద్రుడై యరుగుదెంచి॥ (క) కనుగొని మంకణుతో ని । ట్లని యెమ్మునివర్య మో
ద మలర తపస్సి । ద్ధినిదనరు నిన్నుగనుగొను । మనమున వచ్చితినటంచు మరి
యునతనితోన్॥ (గీ) ఏమి కారణమున నో మునీంద్ర యిట్లు । నర్తనము సల్పు
చుంటి వనం గనతడు । శాకరసయుక్తమగు నాదు శయము నీవు । గనవె
యో మహాత్మ దెలిపెద వినుమటంచు॥ (క) అనయంబు శాకభక్షణ । మొన
రింపుచు తపము సేయుచుండగ నస్మ । త్తను విట్టు తన్మయమగుటను । గని
నాట్యము సేయుచుంటి కౌతుకమలరన్॥ (సీ) అన్నంబువలన వీర్యంబు జ
నించు వీర్యంబున బలము బలంబువలన । కామంబు మరి యగుత త్కామమం

బువలనగోత్రభంబుక్రోధమున మోహంబుదాని । చేస్మృతినాశంబు స్మృతినాశమునధీక్షయంబగుధీసంక్షయంబువలన । ప్రాప్తమానసిక సంపాతమేవంవిధానర్థంబులకు కారణంబువలవ । నిత్యమన్నంబు మునులు పరిత్యజించి। యన్యముభుజింప దగునాహారులకుత। వంబుజ ముగదుగానయో బ్రహ్మవినుము। వేదములజెప్ప బడెనిట్లు విశ్రుతముగ।

(వ) మరియు ధర్మార్జనంబునకు వర్ణాశ్రమములకు గ్రామసేవకును కారణంబగు నన్నంబుభుజియింపుచు మూఢుం డింద్రియపోషకుండై లోకంబున జ్ఞానవార్తనుబలుకుచు లజ్జింపడుగావున మునిజనయోగ్యంబగు శాకాదికంబున నిత్యకృత్యంబుజరుపుచు కృతకృత్యుండనై యత్యంతానందంబున నర్తనంబిట్లుసేయుచుంటిననిన నమ్మహాదేవుం డర్థయుక్తంబులగు మంకణవచనంబులువిని కొంతదడవు మిన్నకుండి వెండియునతనింజూచి రసానుభవంబున సస్నేహంబగుచు నీదేహంబుదవను నిదేగనుంగొనుమునిత్యంబును భస్మభూషణంబున తదనులేపనంబునతచ్ఛయనంబున తనశరీరంబు జలాంశరహితంబై తన్మయత్వంబున దేజరిల్లుచున్నదని నిజహస్తంబుజీరి భస్మంబుజూపింప నతనింజూచి విస్మితుండగుచు నితండు వృద్ధతాపసోత్తమ వేషంబుధరియించి తన్ను గృతార్థుంజేయ నరుదెంచిన మహాదేవుండనితెలిసి తత్పాదాంబుజంబులపయింబడి రక్షింపుమని మాటిమాటికిం బ్రార్థింప నీశ్వరుండు భక్తవత్సలుండును దయాసముద్రుండునగుట నాత్మీయ దర్శనంబొసంగి యాతనిం బ్రహృష్టాంతరంగుంజేసి యంతర్హితుండయ్యె మంకణుడును తచ్ఛివపూజాతత్పరుండగుచు నొకలింగంబు ప్రతిష్ఠించి పూజింపుచుండెను నిపుడును మహాత్ములగువారలకు జటాభస్మ ధరుండగు నతండు దృగ్గోచరుండగు తత్ప్రతిష్ఠితంబగు మంకణేశ్వరాభిధానంబున నచటవెలుంగుచున్న తన్మహాలింగంబు సమస్తపాపహారంబగుననినవిని కుంభసంభవుండు పిశాచమోచనంబను తీర్థంబునంగల మాహాత్మ్యంబెరింగింపుమనిన షణ్ముఖుండిట్లనియె॥ (సీ) తొల్లిభూమి

సురుండు దుంధుమారాహ్వయు డఖిలశాస్త్రార్థజ్ఞు డయ్యునట్టి-
యాపరివర్జితు డగుచువృథావాద రతుడువృథాపాన రతుడునగుచు।
తలిదండ్రులనుమూర్ఖు తనువధియించితా కామకింకరుడయి కామినుల
కు। భక్తితో ధనమునుసంపాదించిపెట్టుచు తస్కరుండయియొక ధనికునిం
టి।కరిగి ధనమాహరించి తామరలునపుడు। జూచితద్ద్వారపాలకుల్ జు
ట్టుముట్టి గట్టిగావాని నిట్టట్టు గదలకుండ।గట్టిగొట్టుచు దిట్టుచు కడిమి
మెరయ॥(క)పాశంబులతోడనుతడ।ధీశునిముందరికినతని దెచ్చినకోపా।
వేశంబునజంపించిన।పైశాచత్వంబునొందె బ్రాహ్మణుడంతన్॥(క) అతి
ఘోరరూపమునన।ద్భుతమెసగకళింగదేశ మునదిరుగుచునం।తతమును
నిర్భయుడై-నా।క్షితిజనులకు నధికపీడ సేయుచునుండెన్॥(వ) అంత
నొకనాడు॥(గీ)మాఘమాసమందు మహితయాత్రావేళ। పద్మనాభ
గిరికి పశ్చిమమున నలరుతత్సరోవరాంబువు లనుమజ్జ। నమునకొక్కప
ణ్యారమణివచ్చి॥(క)అందుమునిగి వడినపుడా। సుందరితనకొప్పుదులుపు
చుజననగాత।ద్బిందువొకటి విధివశమున।నందుదిరుగుదుంధుమారు నంగ
మునబడెన్॥(సీ)ఆతడుతద్బిందు పాతంబుచేత క్షణంబున నత్యద్భుతం
బుగాగ।పైశాచరూపంబు బాసిభాసురదివ్య తేజస్సమంచితదేహుడగు
చు।విస్మయంబునతన్ను వీక్షించిభయమొందు నవ్వేశ్యకునుభక్తినభినుతిం
చి।పదపడి శశిసన్నిభంబగువ్యోమయానంబెక్కి-దివికేగ నాటనుండి।
మునికులోత్తమ యాతీర్థము నగజగతి।యందుపైశాచ మోచకంబనగ
బరగె।స్నానమిందొనరించిన మానవుండు।ప్రేతసంగతిముక్తుడౌ బ్రీతిద
నరు॥(గీ)అచ్చటనెయుండు ముక్తేశ్వరాహ్వయమున।భవ్యమగులింగ మొ
కట్టిటి భక్తితోడ।బూజగావించు నతడుసంపూర్ణకాము। డఖిలదురిత
విదూరుండు నగుమునీంద్ర(క)భూతప్రేతపిశాచా।ద్యాపతభాగము మొం
దుమనుజు డాముక్తేశుం।బ్రీతిదనర నర్చించిన। నాతడుతద్భయవిము
క్తు డగుమునివర్యా॥(గీ)తాపసోత్తమ దానికి దక్షిణమున।పద్మనాభాద్రి
కినిసమీపమునపక్షి। మోచనంబను తీర్థము ముఖ్యముగను।దేజరిలుదా

సె నసహీనుం బి తెలియగ వినుము॥ (క) జను డెవ్వడందు సజ్జన। మొనరించిన
నిష్ఠనిష్ఠి నొంగ టంచును ప్రే। విను తిర్యగ్జంతు ప్రాంకు। ననుపమితంబైన మోక్ష
ఫలదము సనఘా॥ (గీ) భవ్య సుగ దాని పశ్చిమభాగమందు। నలరు పద్మసర
స్తీర్థ మం దటమరియు। పద్మసంజీవనాఖ్యను బరగు నొక్క। తీర్థ
మును సుప్రసిద్ధమై చేజరిల్లు॥ (క) అనవధికంబగు పాపం। బునమెల
గునను నన్నరోత్తి మునుషింపైనక। విను పద్మతీర్థమున మునిగిన జీవన్ము
క్తి నగును నక్కెషడగుచుక॥ (క) అనఘ యగు పద్మసం। జీవనతీర్థ స్పర్శన
మున వసుధన్యౌవను తో। నసుజుడు వెండియు బ్రతుకుం। గనబడదది కలియు
గమున కలుషాత్ములకున్॥ (గీ) కుంభభవ పీని కాగ్నేయ కోణమందు। ప
ద్మనాభగిరి ప్రసరి వత్సరంపు। గోపయాన విశుద్ధ ధారా పరీత। మలవి
మోచన తీర్థంబు వెలయుచుండు॥ (క) కుంభ భవ పద్మనాభప। దంభోజ
క్షాళితంబు నగుటను దలపన్। జంభారి ముఖులకైనత। దంభస్స్నానం బొ
నపన్ నతిదుర్లభమౌ॥ (గీ) కానవినుము తత్తీర్థావగాహమెవడు। సలి
పునాతడు దుస్తరసకల దురిత। సంచయంబును బాసి యసాధ్యమైన। భవ్య
గంగాజలస్నాన ఫలమునొందు॥ (క) మరియొకకోటి వీరేశో। త్తరమునవి
మలాంబుపూరితంబగుచును పు। ష్కరతీర్థంబలరును పు। ష్కరఫల
మగునందు మునుగు సత్పురుషులకున్॥ (క) కలియుగమందున కలుషా। త్మ
లకెది సామాన్యతోయ మును బోలుచుభ। క్తులకధిక పాపశోధక। జ
లసన్నిభ మగుచునెపుడు గనబడు ని। పా॥ (గీ) భూసురోత్తమ కార్తి
కమాసమందు। పుష్కరస్నానమొనరించి భూరిభక్తి। దనర వీరేశునర్చిం
చు జనుడు వివిధ। పాపములబాసి వాంఛితఫలము లొందు॥ (క) అ
నవినికుంభజుడిట్లను। ననఘూర తాద్రియందు హరివసియింపం। బనిమే
ము జెప్పుమనిన। స్వనుమని యిట్లనియె శంభుపీసుతుడు కృపన్॥ (వ) ను
నీంద్రా పూర్వంబున నంభోజభవుండొనరుచు తపంబునకు మెచ్చి యిచ్చి
నవరంబు దప్పక హరిహరులిగోవిందకాననంబున నధివసించిరని ముందు
నీకెరింగించితి నదికారణంబున నమ్మహాత్ములిద్దరు మోక్షప్రదులై యుం

డి తమ్ము గళించినవారలు దేహావసానంబున తమతమరూపంబులుదా
ల్పవలయునని పరస్పరంబును బ్రవర్ధితస్పర్ధులగుచు నప్పుడప్పద్మనా
భుండు సక్రోధుండై రత్నాద్రిశిఖరంబున కరుగనరుదెంచి వెండియుఁ బుం
డరీకసంభవుండతనికి దండప్రణామంబాచరించి యిట్లనివినుతించె॥ (సీ)
తరుణారుణవిస్ఫురదరుణాంఘ్రిపంకేజ కరుణారసఫలార్థికల్పభూజ।
సతతాదరణగృహీకృతతాపసస్తోత్ర వితతాహితారణ్యవీతిహోత్ర।శ
రణాగతాత్మకచరణాశ్రితావన సరణాగ్రహాసుర శరదపవన।పరితాప
కృద్ఘోర దురితాగ్నికీలాల భరితాబ్జజాండసంభరణశీల। త్రిగుణసం
వాసరక్షితాత్మీయదాస। కామరిపుగేయతారక నామధేయ।నిర్మల
స్వాంతుభగవంతునినుభజింతు। భానుకోటిసమానాభ పద్మనాభ॥
(సీ) గర్వాంధకాఖర్వశర్వరీచరభూరి పర్వతప్రకరసుపర్వరాజి। వంద
దళీకపుళిందాద్యమర దృక్పుళిందదీప్తపదారవిందయుగళ। కీలాలసం
భవశౌరానిరంతరలీలానికాయ్య విశాలవక్షః। బాణాఖ్యకోణపప్రా
ణమరుజ్జగత్ప్రాణాశనీకృతబాణరాజ। భక్తమందారనిరుపమబా
హుసార। చారుతరహారకాంచనశైలధీర। నిర్మలస్వాంతుభగవం
తునినుభజింతు। భానుకోటిసమానాభ పద్మనాభ॥ (వ) అని యనే
కవిధంబుల బ్రస్తుతించునతనికి భక్తవశ్యలుండగుశ్రీవత్సలాంఛనుండుత్సు
కీకృతాంతరంగుండైయిట్లనియె॥ (సీ) అంబుజాసనత్వదీయస్తవంబున బ్ర
సన్నుడనైతినీమనోరథంబు। దెలుపుమనంగనజ్జలజసంభవుడిట్లుబ
లిమిమోదమునన్ పద్మనాభ। సకలభక్తులకుమోక్ష ప్రదాయకుడ
వై యనిశమిరత్నాద్రి నధివసించి। సేవారతుండనై శ్రావణమాసమం
దసిత పక్షాష్టమి వాసరమున। వచ్చినీదర్శనము సేయువారలంగృ।తా
ర్థులగజేయుచు పరస్పరానుకూల్య। మలరనీముఖలింగ నాయకుడవు
నీవు। పెంపుగాలోకములను పాలింపవలయు॥ (క) అనితెలుపవవ్విధం
బున। ననయంబీరత్నభూధరాగ్రమునజవా। దనుదధివసించె వెండి
యు। వనజాసనుకరిగెనిజనివాసంబునకున్॥ (వ) అనినుడియుచు॥(గీ)

భూమిసురపద్మనాభుని పూర్వభాగ । మందుముక్తావితానాచ్ఛబిందు
వులను । దనరుచుండునుబిందుతీర్థమతడీయ । బిందుసంస్పర్శనము
నశిల్పిషములణగు॥ (గీ) రమ్యమగుపద్మనాభోత్తరమునఁజెంగ। సాఖ్య
ము వ్యాశ్రమంబు విఖ్యాతమగను । దనరుచుండునువినుము తద్దర్శనము
న। ఘోరపాపంబులణగును కుంభజన్మ॥ (క) వినుముతదుత్తరపార్శ్వ।
మ్మునదవరును హంసతీర్థమతదంబువుల । మ్మునుహంసమొకటి భక్తి
ని। మునిగిగృతార్థతనుబొందె ముక్తిమునీంద్ర॥ (గీ) అరయమునివర్య
పరమగోప్యమగుదీని । మహిమనీకెఱిగించితి మహితభక్తి । స్నానమిం
దొనరించిన మానవుండు । హంసభంగిని నిర్మలు డగునుభువిని (గీ)
భవ్యమగుదీనివారుణభాగమందు । సడలపన్నగనిర్గమ స్థానమగుచు।
వాసుకిబిలంబుగలదు తద్వాసమృత్తి । కాదనంబునవిషపీడ లేదువిప్ర॥
(వ) మరియు నేతాదృశతీర్థంబులు భవ్యలింగంబులు పుణ్యస్థానంబుల
నేకంబులుగలుగుట నిమ్మహాక్షేత్రంబు కాశీసమానంబగునని వెండియు
నివ్విధంబున కృతత్రేతాద్వాపరయుగంబుల సకలదివిజమనుజ దనుజాది
సేవ్యంబులగు నచ్చటగలదేవాలయంబులు సువర్ణమణిమయంబు లగు
టంబరదారధనాపహరణాదిసమస్తదురితసమాచరణ కారణంబగు క
లియుగంబు ప్రవేశింప భూగతంబులగుననినవిని మహాత్మాసర్వజ్ఞనంద
నుండవు త్రికాలజ్ఞుండవు గావున నెవ్విధంబున క్రిమ్మరననిర్మింపంబ
డునని కుంభసంభవుండడిగిన నతండిట్లనియె॥ (గీ) అవనినలరారు కట
కసమాహ్వయమున। సకల మానవ జీవన సాధనంబు । వైరి జన
కోటి హృదయ కవాటపుటవి । భేదనంబగు నాకపుటభేదనంబు॥ (వ)
అప్పురంబునకధీశ్వరుండు ॥(క) శ్రీవెలయగగంగాన్వయ। పావనుడనఘుం
డువిష్ణువర్థనుమధుక।మార్ణవనీనాధాఖ్యుమహా। దేవువిరాజిలు సమస్తది
గ్విజయుండై॥ (సీ) వివిధసద్వస్తువైభవ దివిజేశుండు భాస్వత్ప్రతాప
విభావసుండు । నిఖిలధర్మాధర్మ నిర్ణయశమనుండు యజనాది క
ర్మపుణ్యజనమౌళి । సతతానుకంపారసప్రచేతుండు భయాగతజనా

తీవ్రప్రకంపనుఁడు । శ్రితజనదారిద్ర్యశిక్షణయక్షేశుఁ డఖిలశాత్రవ
పురీహరణహరుఁడు । నగునితం డష్టదిక్పాలకాంశములను । దనరునటు
గానిచో దిగంతస్థసకల । భూమి నేలుచు నయనిజను ల్పొగడ నెసఁగు। వి
ష్ణువర్ధనమధుకేశ్వరుఁ విశ్వవిభుఁడు॥ (సీ) అప్పుడా మహామహుఁ డాకర్ణయావ
సరంబున రాజ్యభరము పుత్రులయందు నిరముకొల్పి । బంధురసింధు
ర గంధర్వరథపదాతులు వెడలి నిరుగెలంకులను నడువ । వందిమాగ
ధులకైవారము భేరీమృదంగాదిరవములు నింగిముట్ట । సకలబాంధవ
మిత్ర సచివులాప్త బహువాహనములతో వెంట నంటికొలువ । నుర్వారా
సురవరకృతాశీర్వచనము । లెసఁగ నవరత్నమయచిత్రవసనకాంచ। నాం
చితాందోళికాధిరోహణ మొనరించి । పుణ్యభూములు దర్శింపఁ బురము
వెడలి॥ (సీ) ద్వారక మధుర బృందావనంబు నయోధ్య కాశీగయాప్రయా
గములు నీల । శిఖరియును కూర్మంబు సింహాచలంబును మొదలగు పుణ్య
భూములకు నరిగి । ప్రతితీర్థమందు సద్భక్తితో నవగాహ మొనరింపుచు
ను భూసురోత్తములకు । దాక్షిణ్య మెసఁగ సదక్షిణాగణ్య షోడశమహా
దానముల్ విశదమతిని । సలుపుచును తన్మహాక్షేత్రముల నువెలయు। స
కలదేవతలకును కానుకలొసఁగి । వందన మొనరించి వేడ్క నవ్వసుమతీశుఁ
డఖిలమనుజులు తనకీర్తి నభినుతింప॥ (వ) వెండియును సపరివారంబుగా
నిజరాజధానికి నభిముఖుండై యరుగుదెంచుచు యాదృచ్ఛికముగ నిమ్మ
హాక్షేత్రంబునకేతెంచి వంశధారాతీరంబున నపారంబులగు గుడారంబు
లు వేయించి యారాత్రియందు కర్పూరదీపికాదీపితంబును ప్రశస్తక
స్తూరికాదిసద్వస్తుసంవాసితంబగు శయ్యానికాయంబున కరిగి హంసతూ
లికాతల్పంబున నల్పసౌఖ్యం బెసంగ శయనించిన తదీయస్వప్నంబున స
కలఫలదాయకుండగు ముఖలింగనాయకుఁడు సాక్షాత్కరించి పూర్వం
బున తానిచ్చట నవతరించిన విధంబును వివిధతీర్థంబులు నగణ్యలింగం
బులుగల క్షేత్రమాహాత్మ్యంబును దెలిపి క్రమ్మర దేవాలయంబులు గ
ట్టించి నిత్యంబును నానావిధపూజావిశేషంబులు సేయింపుము మీకు ను

త్రగోత్రరాయురైశ్వర్యాదివైభవంబులు గలుగునని యతఁడంతహర్షి
తుండగుటయు నంతఃప్రభాతంబైన లేచితత్సమయకృత్యంబులనిర్వర్తిం
చి పురోహితహితామాత్యవర్గంబులను రప్పించి నిజస్వప్నవృత్తాం
తంబంతయు నెఱింగింపవిని వారలు ప్రహృష్టాంతరంగులై దేవాయగ
ణ్యలింగసమన్వితంబగు నిచ్చట తదీయస్థానంబు దెలియుటదుర్లభంబు
గావున వెండియు నీరాత్రిసద్భక్తియుక్తుండవై సాభిజ్ఞానంబుగా దెలి
యునమ్మహాదేవుని ప్రార్థించి శయనింపుమనిన నతండట్లు వర్తింపనీ
శ్వరుండు తదీయస్వప్నంబున॥ (క) నగరిపువై భవయుతభ । వ్యగుణ
మహాంబునిధివిష్ణువర్ధనమధుక । ర్ణగజపతిదేవవినుకృత । యుగ
రాజసమానుడవు సమున్నతకీర్తీ॥ (సీ) అదిగాక గంగాన్వయప్రోద్భ
వుడవుగావున నీకువాత్సల్యమునమదీయ । దర్శనంబొసగితి తావకాం
తస్థ సందేహంబు దీరగ దెలియజేతు । పద్మనాభాచలప్రాంతాటవికి
నిజ బలసమన్వితుడవై భక్తిమదిని । దనరసేవపరాహ్ణమున రేపు వనవి
హారచ్ఛలమునరమ్మురాజతిలక । యనుచునంతర్హితుండగు నపుడు లేచి
యతడహర్ముఖకృత్యంబులాచరించి । సచివులకునంతయును దెల్పిన
మయమగుట । కౌతుకంబున మాధ్యాహ్నికంబుజేసి (క) ఆరాజమౌళి
విపినవి । హారంబునకరుగనప్పుడాశ్చర్యముగా । నారాజమౌళియును
శృంగారంబగునొకకనక కలరవమగుచున్॥ (క) మందగతినమ్మహీ
శ్వరు । ముందరనందంద చిత్రముగ మెలఁగగనా । నందమున గాంచి
యవ్విభు । డెందున జూడమిటువంటి హేమఖగంబున్॥ (క) అనియూ
హింపుచు జాలికులను వేగమె బిలిచి కౌశలంబున నీప । క్షిని బట్టుడ
నుచు ననుపగ । ననుపమితప్రౌఢిమెరయ నందరు వేడ్కన్॥ (సీ) పట్టి
తెచ్చెదమని పంతంబులాడుచు జాలాదిసాధన సహితులగుచు । పలుతె
రంగుల నేని వలలువేయగనది తప్పించుకొని సత్పథమున నెగసి । యొక
చోటక్రమ్మరనుర్విపైవ్రాల వారలు వెండియును వేయువలల బడియు
బక్షాదులకు పట్టుబడని విరాణ్మూర్తిగాన సూక్ష్మాకృతి బూనిజాలి

కేప్రతానను వెరగందిగను గొనంగ । నవుడు తజ్జాలవివరమధ్యంబునుం
డి । వెడలి యాహేమవిహగంబు వడిగనొక్క । వామలూరుబిలంబు
లోపలికి నరుగ॥ (గీ) అపుడు జాలికులందరు నరుగు వెంచి । రాజవరు
తోడ తత్ప్రకారంబు దెలుప । నాతడది యేమొ కోజూడనరిదియనుచు।
సచివులనుజూచి బలికెను సంశయముగ॥ (గీ) ఉరగభూషణుడిట్లు తా
నున్న నెలవు । దెలిపెగాబోలుకానిచో దలపజాల । ములనుబాసిటువ
ల్మీకబిలముజొచ్చు । విహగమెందైనగలదె పృథ్వీతలమున॥ (గీ) అనిన
వినిమంత్రివరుల ప్పుడతనితోడ । రాజశేఖరవినుము సర్వజ్ఞమూర్తి। వ
గుటనీకిట్లు దెలిపె గాకవనినమ్మ। హేశ్వరుని లీలలన్యుల కెరుగ దరమె॥
(సీ) కావున నీదువాక్యము సత్యమగు మహీకాంతయనంత లోకాంతర
స్థు। డైన యాదర్వీకరావతంసుడు వామలూరు బిలంబులో దూరుటేమి।
యుబ్బురంబని పల్కనాతడు వినివారి సాచివ్యమున కాత్మసంతసిలుచు।
సపరివారముగ నచ్చటికేగి యాపుట్టద్రవ్వించి యందులో ధవళకాంతి।
కలితముఖలింగనాయకుగాంచి యపుడు । తనదు నేత్రములతిపవిత్రం
బులయ్యె । చిత్తమత్యంత కౌతుకాయత్తమయ్యె । నరయజన్మంబుసాఫ
ల్యమయ్యెననుచు॥ (క) మఱియు నొక్కొకటసమున్నత । ధరణీతలమరసి
యతడు ద్రవ్వింపగ న । బ్బురముగ నొక్కొకలింగము । వరుసంగను
పింపజూచి పరమప్రీతిన్॥ (వ) అప్పుడత్యంతధన్యుండగు నా రాజమూ
ర్ధన్యుండు నానావిధవర్ణకులం బిలిపించి తాంబూలజాంబూనదాం
బరాదిసద్వస్తువులొసంగి యచ్చట రమణీయంబగు నొక్కపురంబు గ
ట్టించి నిజగృహాభ్యంతరనిరంతర ప్రస్రవజ్ఝరిపగీతోపత్యకాంచచ్ఛైలా
సంబు హరనివాసంబగుట నరుదెంచి వలగొనియుండెనో యనసత్యంత
గంభీర పరిఘావలయిత సుధాధవళితాకారంబగు ప్రాకారంబున నతివి
చిత్రచిత్రరచనాభి రమ్యంబులగు హర్మ్యంబులను శైవసేవాసమాగత
దైవతవిమాననివహాశంకావహమ్ములగు శిరోగృహమ్ములను యజనాది
సత్కర్మభాసురులగు భూసురులనురూపజితమారులగు భూపకుమారు

లను నానావిధదానాపహసితకల్పభూజులగు వైశ్యరాజులను భుజాబ
లభద్రులగు శూద్రులను దిగ్గజసన్నిభంబులగు నిభంబులను నిజగతిపరిభూత
మాతరిశ్వంబులగు నశ్వంబులను పరిక్షుణ్ణవిమతాంగంబులగు శతాంగంబు
లను జగన్నుతాభంగసంగరార్భటులగు సుభటులను జలదమండలాంతర్గం
బుల వెలుంగు తటిల్లతికలన నింద్రోపలసుందరంబులగు మందిరంబుల
మెలంగు నంగనలను సకలశుకముఖద్విజనికరజీవనంబులగు నుద్యానవనం
బులను వివిధవిటజనమనోధనచేటికలగు వేశ్యావాటికలను నిఖిలజనహృ
ద్యంబులగు మురజాదిమంగళవాద్యంబుల నొప్పునప్పట్టణంబున దేవతా
యతనంబులు గట్టింపుచుండ విత్తంబు చాల మించి త్తంబున చింతాక్రాం
తుండై యొకనాడు దినాంతంబున సర్వేశ్వరుండగు నీశ్వరుం బ్రార్థిం
చుచు శయనించు నతని స్వప్నంబున నమ్మహాదేవుండు సాక్షాత్కరించి॥
(సీ) నరనాథ వినుమీ మనంబున నింతగా విత్తంబులేమికి వెరచి నేల। చిం
తింపబిందువు చిన్నమెత్తుగ సప్తఘటికావధిగ రేపు కనకవృష్టి। వర్షింతు
నీకు నవ్వారి గావేడఁబంచక్రోశమధ్యరసాతలమున। ననిశరోహితుడగు
నంతట మేల్కని సమయకృత్యంబులు సలిపి యాతడు। స్వప్నవృత్తాం
తమంతయు సచివమిత్ర। బంధులకు చెప్పి మోదసంభరితుడగుచు। నుం
డగా కరుణాసముద్రుండు హరుడు। గగనమునుండి కురుపించె కనక
వృష్టి॥ (వ) అప్పుడత్యంతానందంబున నమ్మహారాజశేఖరుండు నిజపరి
జనంబుల నియోగించి తద్వసుసంచయంబు దెప్పించి తత్సుకులను నత్యంతధ
నంబు లొసంగుచు నన్నిలింగంబులకు నతిరమణీయంబులుగా దేవాలయం
బులు గట్టించి నిరంతరంబును తదీయసేవావిధానంబులు జేయింపనిజా
జ్ఞాకారులగు నధికారుల నియోగించి సపరివారంబుగా నాత్మీయపురం
బు బ్రవేశించి యథేష్టభోగంబులనుభవింపుచుండె తదనంతరంబున తదీ
యాన్వయసంజాతులగు భూపతులు పర్లాకిమిడియను పురంబు తమకు
రాజధానిగా దనర క్రమక్రమంబుగా కళింగరాజ్యమేలుచు తత్ప్రాకా
రంబున॥ (మ) అనయంబుఁ ధరణీసురోత్తమకృతాత్యంతోజ్జ్వలత్స్వ

స్తివా । క్వణినాదంబులు శంఖకాహళమహాఘంటాధ్వనుల్ సతతంబై । జన
లాస్యోచితసన్మృదంగముఖభాస్వద్రావముల్ హెచ్చఁగ మ । ట్టను దేయించు
చునుండు రెంతయును వేడుకన్ శైవసేవావిధుల్ ॥ (వ) అని భవిష్యత్కథ
యును షణ్ముఖుండెఱింగించిన సమందానందకందళితాంతరంగుండై కుం
భసంభవుండమ్మహాక్షేత్రంబునకేగి సద్భక్తిపూర్వకంబుగా సకలతీర్థం
బుల కృతావగాహుండై ముఖలింగాదిసమస్తలింగంబులు దర్శించుచు త
త్పూజాతత్పరుండగుచు కొంతకాలంబువసించి యనంతరంబున విష్ణుప
దంబున జ్యోతిర్మయుండై యుండెనని మరియును (క) ధరనీక్షేత్ర
మహాత్మ్యము । నరుడెవ్వడు వినిన చదివిన న్వారిసుస్థిరముగ శ్రీముఖ
లింగే । శ్వరుడతని కొసంగునిష్టసంపదలు కృపన్ ॥ (సీ) మునిసూతుడ[illegible]
నీంద్రనికాయమునకు భక్తిదలిర్పనంతయు జెప్పినట్లు । తొంటి[illegible]
ముల విలసిల్లు మరియు నీయుగమున గాంగవంశోద్భవులగు । వజ్రహస్త
భవిష్ణువర్ధనమధుకర్ణగజపతిదేవ ముఖక్షితీశ । వరులు సేవా[illegible]
రిగింపుచుండగ దంతిముఖాదినందనులు ప్రమథ । తతులును గొలువంగ
పార్వతీయుతుడవగుచు । భక్తజనకామితేష్ట సంపదలొసగుచు । నీవు
యంతీపురమ్మున నెలమితోడ । వెలయుచుంటివిగద శాంభవీకళత్ర ॥ (క)
దాక్షాయణీశహుతభు । గ్నేత్రుణసర్వజ్ఞభుజగకేయూరవిరూ । పాక్షు
వళక్షాంగపురీ । శిక్షణదక్షసవభంగ శ్రీముఖలింగా ॥ (మ) పరమాక్షీణ
తపోవిభూతివిలసద్వ్యాపారబలోపేతదు । స్తరగర్వాఖిలలోకనిగ్రహచ
రద్దైత్యవ్రజాత్యంతభీ । కరదుస్సాధ్యపురత్రయాహరణ సంఖ్యాసూచ
కత్ర్యుగ్రభా । సురశూలాంచిత పాణిపద్మఘటితాస్తోకాస్త్ర భక్తాభ
యా ॥ (ఉ) శ్రీరుచిరాంగనీకరుణచే ధరపై విలసిల్ల సేవకా । ధారభ
వన్మనోహరకథం దెనిగించిన నాదు నేరుపు । న్నేరము నెమ్మనంబున గ
ణింపక గైకొను మీమహాత్మ్యమున్ । తారగిరీశభక్తఫలదాయక శ్రీము
ఖలింగనాయకా ॥

(8)

గద్యము.

ఇది శ్రీరామచంద్ర కరుణాసుధారస సంవర్ధిత సరసకవితా
లతాశ్రిత హితజనకల్పభూజ కాకరపర్తి కులార్ణవ
పూర్ణద్విజరాజతిరుపతిపాత్రకవిరాజతనయ
కృష్ణాహ్వయప్రణీతంబైన
ముఖలింగక్షేత్రమాహాత్మ్యంబునందు సర్వంబును
తృతీయాశ్వాసము.

శ్రీముఖలింగేశ్వరార్పణమస్తు.

శ్రీ రాములు.

శుభమస్తు - అవిఘ్నమస్తు.

ముఖలింగేశ్వర తారావళి.

౧, శ్రీసురుచిర సురశైలశ । రాసనసిగమాళ్వినిజకరాధిపచిత్తో। పా
సితపదసదమృతల । క్ష్మాసదనదయాంతరంగ శ్రీముఖలింగా॥

౨, నిరుపమకాంతి సమేతశు। భరణితమణిఘుంటికాతిభాసురగౌరా।
డుర్గయురగేంద్రభూషణ । చిరకరుణోజ్జ్వలదపాంగ శ్రీముఖ
లింగా॥

౩, భువనత్రయరక్షణద । శునినిశితాగ్రత్రిశూల కరవారణదానవ
కృత్తికల్పితాంబర।శివదర్పక దర్పభంగ శ్రీముఖలింగా॥

౪, ప్రథితోన్నతగతికింజన।నదిరోహిణిమైన తావకాఖ్యదలచేదన్।పృ
థుతరదురితముల్లెల్లను । శిథిలములై కడునజంగ శ్రీముఖలింగా॥

౫, పురదానవమృగశిరముల । ధరపైగూల్చినఖరప్రదరలీలతగన్।వర
శక్తిప్రబలితాసు। స్థిరపంచాస్యతజెలంగ శ్రీముఖలింగా॥

౬, కరుణాద్రీనయనయుగా । భరణుకవయ్యనుకృతాంతఫణిమ
దమడగన్।గరుడసమశక్తిజూపవె । సిరివగివినతాతిభృంగ శ్రీ
ముఖలింగా॥

౭, అతిజయముజెలుపునర్వసు । గతులశ్రుతుల్ సొంపుమీరగాత్రి పుర
సురా । హితులవధింపవెలిలన్ । క్షితిరథమైకడుజెలంగ శ్రీముఖ
లింగా॥

౮, స్వవపుష్యమితాచ్ఛవిభూ । త్యవలేపంత్సాంసమూష్యహం చిరభ
క్త్య । భవమానువయసివేడెద । శివదురితతమఃపతంగ శ్రీము
ఖలింగా॥

౯, శ్రుతితతిమూలావృతస్పృశు । లసరభవాసితమాలలతికాశ్లేషాం ।

చితతనువందనతరుసం। శ్రితభూపా కృతిభుజంగ శ్రీముఖలింగా।

౧౦, హైమవతీనాయకనీ। నామఘనామృతముగ్రోలు నాలుకయన్యం బౌమఘురినగోరునెను। క్షేమపయోనిధినిషంగ శ్రీముఖలింగా॥

౧౧, శరణాగతులై వేడెదు। సురలకు తలపుబ్బకృపను శుచికీలాంచద్గరళముభరియింపవెమె। చ్ఛిరమే శాదులెదబాంగ శ్రీముఖలింగా।

౧౨, ఏసునవచ్చును తావక। నామస్మరణోత్తరమున నరులకు నరుదే। కామితఫలములుభక్త। క్షేమంకరవృషతురంగ శ్రీముఖలింగా॥

౧౩, మతిదలపసేవకాంహ। స్తతితిమిరముబాయుటను దెతపనాంబరుహ। హితదృశుడవ్వనీవ్వప్రపం।చితకరుణాంగనుగొనంగ శ్రీముఖలింగా॥

౧౪, ఉత్తమగుణసరకోద। న్వత్తరణముచిత్రమే భవత్పదభజనా। యత్తసుతులైనవారికి। చిత్తజఘనదర్పభంగ శ్రీముఖలింగా॥

౧౫, తావకధమటగుణానుగ। పావనశాస్త్రాదిధులను పాలించితివా। దేవాధ్యస్వాశిధ్యము। చేవేల్పులుదివివెలుంగ శ్రీముఖలింగా॥

౧౫, ఫలదాయక నిజబాహు। త్యలఘుచ్ఛవిశాఖలమర నమమమ్యగతుం। దలపులు ఘటియింపుముభా। సిలునినుదరమె పొగడుంగ శ్రీముఖలింగా॥

౧౬, ఫూనిక నిన్నెదిరించియ। నూన సుమాస్త్రంబులేపి నుమాహ్వసన్నిక్। సూనాస్త్రుని గనవెతప। శ్శ్రీసిధివై నుచమడంగ శ్రీముఖలింగా॥

౧౭, అతుల సురశ్రేష్ఠశత। క్రతుముఖ్యులు నన్నుతింప గలశేష్ఠి। స్థితిలయ కారణ గుణునిను। శితిగళధృత దివిజగంగ శ్రీముఖలింగా॥

౧౮, ఫాలవిలోచన ముక్తికి। మూలమయిననీదు [illegible] వ్వేలక్ష్మీ పా రసకళితను। శీలమహాఘముచనంగ శ్రీముఖలింగా॥

౧౯, అనుపమ గిరిజాకరమం। దనపూర్వాపాథదమ [illegible] గు [illegible]। చిపలజసుఖు లరుపసంగ శ్రీముఖలింగా॥

౨౦, సదమల గుణోత్తరాషాఢదండధరహృ న్మధుపపటలసేవితసత్ప
దపంకజ నిన్నుభజిం । చెదనెదమోదమొదవంగ శ్రీముఖలింగా॥

౨౧, పురుహూతాగ్నియమాసుర వరుణజగత్ప్రాణ వైశ్రవణముఖది
విబో। తరుణరసంప్రార్థిత పదసర। సీరుహసుధాప్రవిమలాంగ
శ్రీముఖలింగా॥

౨౨, మతిదంప సువిధసిద్ధాన్వితులగు మునివర్యులకు ననిర్వాచ్యునిన్ ।
నుతిసేయగ దరమసమా । శ్రితకైలాసాదిశృంగ శ్రీముఖలింగా॥

౨౩, అలఘు జననాదిరోగం । బులుమాన్పగ దరమెదద్ర ముఖశతభిష
గా। వలికిన్ తచ్ఛక్తివిరా । జిలునీకే తగువినంగ శ్రీముఖలింగా॥

౨౪, సవనమున దక్షుసుతగురు। డవమానించుటను గిరిజయు పూర్వా
భా। ద్రవిణాధిక తన్వెలుగన్। శివగుణనిన్నుగవయంగ శ్రీముఖ
లింగా॥

౨౫, దాక్షాయణీశ ఋక్షే। శాక్షుయరుచినిభ తనూత్తరాభాద్రవ్యా।
ధ్యక్షప్రియ దుర్మదరిపు । శిక్షణకర ధృతక్షరంగ శ్రీముఖలింగా॥

౨౬, తావక పాదధ్యానము । రేవతివిపదంబు ధిందరింపనవుగదా। కే
వేందాద్రిదులకైనను । సేవకహృదయాబ్జభృంగ శ్రీముఖలింగా॥

౨౭, శ్రీకంఠ భక్తియుక్తుం। డైకాకరపతిన్ కృష్ణ యాఖ్యుడుప్రీతిన్। నీ
కొసగిన తారావళి । చేకొనుమిలను ప్రబలంగ శ్రీముఖలింగా॥

శ్రీముఖలింగేశ్వరార్పణమస్తు.